
## ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న

# జవాన్‌కు ఘన సన్మానం







ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం । 13 । జూన్ । 2025 పేజీలు 5

# టెన్షన్





## ఫెర్టిలైజర్ షాపులు రోజంతా మూసివేత

## జిల్లాలో ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్, అధికారుల తనిఖీలే కారణమా ?

## నికార్సేన మందులు విత్తనాలు అమ్మితే భయం ఎందుకు?

రామారెడ్డి జూన్ 12 (ప్రజాజ్యోతి)

వర్షాకాలం సీజన్ స్టార్ట్ అయింది. రైతులంతా తమ సమయానుసారంగా జిల్లా కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపులలో వారికి నచ్చిన పంటలకు సంబంధించిన విత్తనాలను కొనుగోలు చేయడానికి వెళుతుంటారు. అనుకోకుండా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆకస్మికంగా ఫుడ్ సేఫ్టీ విజిలెన్స్ అధికారులు పలు షాపులలో జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఫర్టిలైజర్ షాపులు కొందరు షాప్ లో తనిఖీ చేయనున్నారు అన్న సమాచారం మేరకు రోజంతా షాపులు మూసి ఉంచడంపై రైతులకు సర్వత్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నికార్సైన సర్టిఫైడ్ విత్తనాలు అమ్మినప్పుడు ఎందుకు భయపడాలి. ప్రభుత్వానికి టాక్స్ పే చెల్లించడంలో లొసుగులు ఉన్నాయా..? లేదా ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ అధికారులు భయం వలన షాప్ లను మూసి ఉంచారా అని అనుమానాలు కలిగిస్తున్నాయి.



## నిజామాబాద్ నూతన కలెక్టర్‌గా వినయ్

### ఇప్పటి వరకు ఆ స్థానంలో ఉన్న రాజీవ్ గాంధీ హనుమంతు బదిలీ

### స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కార్యదర్శిగా నియామకం

నిజామాబాద్, జూన్ 12: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో కీలక మార్పులు చేస్తూ జిల్లా కలెక్టర్ల బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. ఈ క్రమంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును బదిలీ చేస్తూ, ఆయనను స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. నూతన కలెక్టర్‌గా వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. త్వరలోనే ఆయన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

### జిల్లా ఇన్ చార్జి మంత్రిగా సీతక్క

నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి గా ఉన్న జూపల్లి కృష్ణ రావు స్థానం లో మంత్రి సీతక్క ను నియమిస్తూ మరో జీవో జారీ చేశారు.





# ఆరిన ఇంటి దీపం

## భార్యపై కోపం.. కుమారుడిని చంపిన తండ్రి

## శాలిపేటలో గొడవే కారణం

## పోచారంలో విషాదం

నాగిరెడ్డిపేట్,జూన్12(ప్రజాజ్యోతి):

భార్యపై కోపంతో స్వంత కుమారుడిని హతమార్చిన ఓ తండ్రి హతమార్చిన ఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామానికి చెందిన నర్వ అనిల్ కు పోచారం గ్రామానికి చెందిన అక్షితతో ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వీరికి ఇద్దరు సంతానం కలరు.మంగళవారం మెదక్ జిల్లాలోని శాలిపేట గ్రామంలోని తమబంధువుల వద్ద ఎల్లమ్మ బోనాల పండుగ సందర్భంగా వెళ్లారు.అక్కడికి అనిల్ చెల్లెలు కూడా పండుగకు వచ్చింది.పిల్లలు ఆడుకుంటూ అనిల్ చెల్లి కూతురిని నర్వ అనిల్ కుమారుడు తోసివేయడంతో అక్కడ గొడవ జరిగడంతో భార్యభర్తలు స్వగ్రామనికి వెళ్లిపోయారు.అనిల్ తన భార్య అక్షితాను కొట్టాడు కాగా వైద్య నిమిత్తం తల్లిగారి గ్రామమైన పోచారంకు తీసుకోవచ్చి వైద్యం చేయించాడు.అయితే తన కుమారుడిని ద్విచక్ర వాహనంపై తిప్పుతనని తీసుకెళ్లిన తండ్రి అనిల్ భార్యపైకోపంతో పోచారం గ్రామ శివారులోని ముక్కు నోరుమూసి కుమారుడిని హతమార్చి అత్తారింటికి తీసుకోవచ్చాడు స్పృహ కొల్పావడం గమనించిన తల్లి హుటాహుటిన మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిగా అక్కడి వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు.దింతో భార్య అనిల్ ను నిలదీయగా భార్యపై కోపంతో ముక్కుమూసి హత్య చేసినట్లు తెలిపి అక్కడినుండి పరరాయ్యడని భార్య అక్షిత పిర్యాదులో పేర్కొన్నారు.భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.



## జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

**టిడబ్ల్యుజె ప్రతినిధుల వినతిపత్రం.**

**నిజామాబాద్, జూన్ 12 (ప్రతినిధి):** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిడబ్ల్యుజె) జిల్లా ప్రతినిధులు జిల్లా విద్యాధికారి (డీఈఓ) అశోక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవయ్య, ప్రధాన కార్యదర్శి అరవింద్ బాలాజీ మాట్లాడుతూ, "ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవెయ్యడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం. వారు ప్రభుత్వానికి ప్రజల సమస్యలు తెలియజేసే వేదికగా నిలుస్తున్నారు" అని పేర్కొన్నారు.తక్కువ వేతనాలతో కుటుంబాలను నడుపుతున్న జర్నలిస్టులకు ఈ రాయితీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. గతంలో విద్యాశాఖ నుంచి ఉత్తర్వులు వెలువడినప్పటికీ, కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు వాటిని అమలు చేయకపోవడాన్ని డీఈఓ దృష్టికి తీసుకువచ్చారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డీఈఓ అశోక్ స్పందిస్తూ, "రాయితీ అమలు విషయంలో తగిన చర్యలు తీసుకుంటాం. పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో భాస్కర్, పరమేశ్వర్, మధు, కృష్ణ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.




## విమాన ప్రమాదబాధితులకు ప్రగాఢ సానుభూతి

**బీజేపీ ఇందూరు జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి**

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి జూన్ 12:** ఈ రోజు జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఈ హృదయ విదారక సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నేను, భారతీయ జనతా పార్టీ, మరియు ఇందూరు జిల్లా బీజేపీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. బాధిత కుటుంబాల పట్ల మా హృదయపూర్వక సంతాపం. విమానం ప్రమాదం జరిగిన వెంటనే కేంద్ర ప్రభుత్వం, కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా , మరియు విమానయాన మంత్రిత్వ శాఖ అప్రమత్తమై తగిన చర్యలు ప్రారంభించారు. సహాయక చర్యలు వేగంగా సాగుతున్నాయి. బాధితులకు అన్ని విధాలా సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. విమాన ప్రయాణికుల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత అని తెలియచేస్తునం అని అన్నారు

# 'ది ఓబీసీ అప్రైజింగ్' పుస్తక ఆవిష్కరణ వివరాలు వెల్లడి




**నిజామాబాద్,అర్బన్ ప్రజా జ్యోతి జూన్ 12 :** నిజామాబాద్ నగర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ది ఓబీసీ అప్రైజింగ్ పుస్తక ఆవిష్కరణ వివరాలను వెల్లడించారు. ప్రముఖ ఐఏఎస్ అధికారి, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి మరియు హైకోర్టు న్యాయవాది పృథ్వీరాజ్ సింగ్ సంయుక్తంగా రచించిన ఈ పుస్తకం, జూన్ 14, 2025న ఉదయం 10 గంటలకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం (పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ) లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఘనంగా ఆవిష్కరించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.

**ది ఓబీసీ అప్రైజింగ్': ఆరేళ్ల లోతైన పరిశోధన ఫలితం**

ఆరేళ్లపాటు సాగిన లోతైన పరిశోధన ఆరు రాష్ట్రాల్లో జరిపిన విస్తృత అధ్యయనం, మరియు నిశిత విశ్లేషణల ఫలితమే ఈ "ది ఓబీసీ అప్రైజింగ్" పుస్తకం. దేశంలో వెనుకబడిన బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలను ఈ పుస్తకంలో విపులంగా పొందుపరిచారు రచయితలు ఆరు భారతీయ రాష్ట్రాల్లో పర్యటించి, అధ్యాపకులు, రాజకీయ నాయకులు, విద్యార్థి నేతలు, సామాజిక కార్యకర్తలు వంటి అనేక రంగాల ప్రముఖులతో విస్తృతంగా చర్చలు జరిపారు. ఓబీసీ వర్గాలలో పెరుగుతున్న అసమానతలను, వాటి ఆధారంగా సామాజిక, రాజకీయ ఉద్యమాలను విశ్లేషించే సమగ్ర ప్రయత్నంగా ఈ పుస్తకం నిలుస్తుంది.

**9 విభాగాలుగా పుస్తకంలోని ముఖ్యాంశాలు**

ఈ పుస్తకం మొత్తం 9 విభాగాలుగా రూపొందించబడింది. ఇందులో బ్రిటిష్ పాలనలో కుల వృత్తులపై జరిగిన సామాజిక–ఆర్థిక దోపిడీ వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. అంతేకాకుండా, స్వాతంత్ర్యానంతరం ఓబీసీల స్థితిగతులు, వివిధ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంస్కరణలు, వాటి ప్రభావం, రిజర్వేషన్ల అమలులో ఎదురైన సవాళ్లు, బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, విద్య, ఉపాధి రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, సామాజిక న్యాయం కోసం జరిగిన పోరాటాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అనేక కీలక అంశాలను ఈ పుస్తకం లోతుగా విశ్లేషిస్తుంది. ఓబీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతికి ఈ పుస్తకం ఒక సమగ్ర మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశిస్తున్నారు.

ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు, న్యాయ నిపుణులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ విలేకరుల సమావేశంలో నగర పద్మశాలి అధ్యక్షులు పెంట దత్తాద్రి, కార్యదర్శి చౌటు భూమేశ్వర్, కోశాధికారి మోర సాయిలు, ఉపాధ్యక్షులు ఏనగందుల మురళి, దుబ్బ రాజాం, బాగుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు అవధూత రాములు, ఏనుగందుల సుభాష్, బూస రవి, భూష శ్రీనివాస్, కస్తూరి గంగారాజ్ తదితరులు పాల్గొన్నారు.




## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కమీషనర్ కు వినతిపత్రం ఇచ్చిన సంఘాల నేతలు**

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 12 :** మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ, సిఐటియు, ఏఐటియుసి సంఘాల బాధ్యులు మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు, టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల పారిశుధ్య కార్యక్రమం పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులతో ఆదివారం, పండగ సెలవులు కూడా ఇవ్వకుండా పనిచేయిస్తున్నారన్నారు. ఒకవైపు వర్షాలు కురుస్తుండడం, తగిన పనిముట్లు, భద్రతా పరికరాలు లేకపోవడంతో పారిశుధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సెలవులు లేకుండా విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. కార్మికులకు పనిముట్లు, రైన్ కోట్లు గ్లౌజులు, బూట్లు ఇవ్వలేదన్నారు. పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా అన్ని రకాల పనిముట్లు, భద్రత పరికరాలు అందివ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. డిమాండుకు సరిపడా కార్మికుల సంఖ్య లేకపోవడంతో కార్మికులపై అధిక పనివారం పడుతుందన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.స్పందించిన కమిషనర్ ఆదివారం, పండగ సెలవులు అమలు చేస్తామని, ఐడి కార్డులు, పనిముట్లు కార్మికులందరికీ త్వరలోనే అందజేస్తామని, మిగతా సమస్యలు కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరసింగరావు నాయకులు ఫిరోజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## సాయుధ దళాల పతాక నిధికి రూ. లక్ష విరాళం


**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 12 :** దేశ రక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేస్తూ తమ భార్య పిల్లలను ఇంటి దగ్గరేవుంచి ఎక్కడో దేశ సరిహద్దులలో భారత దేశ రక్షణ కొరకు, భారత ప్రజల సుఖశాంతుల కొరకు పనిచేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు మరవలేనివని అందుకే వారి సంక్షేమానికి భారత దేశ పౌరునిగా చేయూతనందిస్తూ వారికి సంఘీభావము తెలుపుతూ సాయుధ దళాల పతాక నిధికి లక్ష రూపాయల చెక్కును శ్రీ.కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) విద్యుత్ శాఖ ఉద్యోగి (రిటైర్డ్) కామారెడ్డి వాస్తవ్యులు గారు ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాల అధికారి అయిన శ్రీ.డి.రమేష్ గారికి అందజేసినారు. తదుపరి ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి గారు శ్రీ.కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) గారిని శాలువతో సత్కరించి అభినందించుతూ, శ్రీ.కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) గారిని స్ఫూర్తిగా తీసుకొని కామారెడ్డి మరియు నిజామాబాద్ జిల్లాల నుండి వ్యాపారస్తులు మరియు ప్రజలు దేశ రక్షణలో విధులు నిర్వహిస్తున్న సైనికులకు మరియు వారి కుటుంబాలకి స్వచ్ఛందముగా విరాళాలను అందించి ఆదుకోవాలని తెలిపుతూ, దేశ రక్షణ కొరకు చేసిన త్యాగాలకన్న మించిన త్యాగం మరి ఏది లేదని కొనియాడినారు. ఇట్టి సన్మాన కార్యక్రమములో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి (పూ.అ.భ), శ్రీ.డి.రమేష్ గారు మరియు కార్యాలయ సిబ్బంది, బదాం గంగామోహన్, ఉమేర్ పాల్గొన్నారు.

## బండి తియ్యమాన్నందుకు యువకుడి పై దాడి



**ఆర్మూర్ జూన్ 12(ప్రజాజ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రం లో అర్ధరాత్రి రోడ్డు పై నిల్పిన బైక్ ప్రక్కన పెట్టు అన్నందుకే కోపం తెచ్చుకున్న కొందరు. అల్లరి ముకలు కారు పై వెళ్తున్న ఆ యువకుడిని కారులోంచి క్రిందకు దించి విపరీతంగా కొట్టి గాయాల పాలు చేశారు.ఆ వ్యక్తి ప్రస్తుతం ఆర్మూర్ లోని ఓ హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అనవసరంగా కొట్టిన వ్యక్తులపై మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## వేలంపాట




**రామారెడ్డి జూన్ 12 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసనపల్లి రామారెడ్డి మండల కేంద్రంలో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం నందు పలహారము లు, ప్రసాదములు, అమ్ముకునేందుకు దుకాణ సముదాయములను, ఈనెల 13 శుక్రవారం న ఉదయము 11 గంటలకు దేవాలయము ప్రాంగణంలో బహిరంగ వేళము వేయడం జరుగుతుంది. ఈ యొక్క వేలం పాటలో పాల్గొనేవారు 25 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలం పాటలు పాల్గొనాలని ఆలయం ఈవో ప్రభు గుప్తా తెలిపారు.



## మాజీ ప్రభుత్వ విప్ కు పరామర్శ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 12.** అస్వస్థతతో యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కామారెడ్డి మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ను ఎమ్మెల్సీ తాతా మధు, చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్, పార్టీ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.





## భూభారతి చట్టం ద్వారా శ్వాశత పరిష్కారం

**తహశీల్దార్ ప్రేమ్ కుమార్**

**ఎల్లారెడ్డి జూన్- 12(ప్రజా జ్యోతి)** భూభారతి చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంలభిస్తుందని మండల తహశీల్దార్ ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామాలలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని రైతులకు భూమి సమస్యలు ఉన్న ఫిర్యాదులను స్వీకరనను పరిశీలించారు.రైతులకు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రైతులు సంబంధించిన సమస్యల్ని నేరుగా సంప్రదించవచ్చు అని సూచించారు.ఈ సందర్భంగా 20 ఫిర్యాదులు అందాయి అని తహశీల్దార్ ప్రేమ్ కుమార్ తెలిపారు. వాటిని వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బృందం ఉన్నారు.

# సుస్థిర ఆదాయానికి పంట మార్పిడి తప్పనిసరి

**-ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త అనిల్ రెడ్డి**



**నాగిరెడ్డిపేట్,జూన్12(ప్రజాజ్యోతి):** రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలని ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త అనిల్ రెడ్డి అన్నారు.గురువారం నాగిరెడ్డిపేట్ మండలంలో పోచారం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకంతో సాగు ఖర్చు తగ్గించుకోవాలని,అవసరం మేరకు మాత్రమే రసాయనాల వినియోగించడం వల నేల తల్లి సారాన్ని కాపాడిన వల్లమవువుతామని సూచించారు.రైతులు ఎరువుల దుకాణాల్లో కొనుగోలు చేసిన విత్తనాలకు ఖచ్చితంగా రశీదు పంట పూర్తయ్యే వరకు దానిని



భద్రపరుచుకోవాలని,సాగు నీటిని ఆదా చేసి భవిష్యత్ తరాలకు అందించడం మన అందరి బాధ్యత అని చెప్పారు.పంట మార్పిడి చేయకుండా ఒకే పంటను వరుస క్రమంలో సాగుచేయడం వల్ల నేల క్రమేపి నిర్వీర్యమౌతుందన్నారు ఒకే భూమిలో ఏటా వేర్వేరు పంటలను ఒక క్రమంలో సాగు చేయాలన్నారు.పంట మార్పిడిని పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలని సూచించారు.,అనంతరం హిందుస్థాన్ యునిలివర్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ పై అవగహన కల్పించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రేవంత్ నాథ్,ఉద్యానవన క్షేత్ర అధికారి కమలాకర్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్,యునిలివర్ సంస్థ జనరల్ మేనేజర్ అశోక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ శ్రీనివాసరావు

**నాగిరెడ్డిపేట్,జూన్12(ప్రజాజ్యోతి):** వార్షిక తనిఖీలో భాగంగా నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ను ఎల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాసరావు గురువారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా స్టేషన్ లోని పలు రికార్డులను తనిఖీ చేసారు.మండలంలోని అన్నిగ్రామాల్లో శాంతి భద్రతలపై ఆరా తీశారు.పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు.వారి వెంట సిఐ రవీందర్ నాయక్,ఎస్సై,మల్లారెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## పోషణ పక్షం, మొక్కలు నాటే కార్యకమ్రం

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది** పిట్లం మండలంలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో అమ్మ మాట...అంగన్వాడి బాటలో వివిధ ప్రోగ్రాములు నిర్వచించారు.చిన్న కొడపగల్ సెక్టర్ లో రెండవ అంగన్వాడీ రేణుక సెంటర్ లో సూపర్వైజర్ పద్మావతి అధ్వర్యంలో చెట్లను నాటి, విత్తనాలు వేశారు.పోషణ పక్షంలో బాగంగా పిల్లలకు ఎత్తు,బరువు,కొలతలను నమోదు చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి అంగన్వాడీ టీచర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిపై దాడి

**నాగిరెడ్డిపేట్,జూన్12(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని ధీనూర్ గ్రామానికి చెందిన వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి దాడికి పాల్పడినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోయిని యాదయ్య,సాకి ఇందిరాకు చెందిన 10 గుంటల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకోని సాగు చేస్తుండంతో గ్రామానికి చెందిన బోయిని బాలయ్య మంగళవారం తమ ఇంటికి వచ్చి ఆభూమిని సాగు చేయవద్దని బూతులు తిట్టి బెదిరించాడు. బుధవారం మండల కేంద్రంలో గల మీసేవాకు నాసొంత పనిమీద వెళ్లి తిరిగివస్తుండగా మార్గ మధ్యలో కమాన్ వద్ద అడ్డగించి బాలయ్య,అతని కుమారుడు భార్య కలిసి నాపై ఇటుకలు,కర్రలతో దాడికి పాల్పడంతో తలపై గాయమై రక్తస్రావం జరిగిందని ఫిర్యాదులో తెలిపారు దింతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.



# సాహితి సముద్రుడు సినారె



**ఎల్లారెడ్డి జూన్- 12(ప్రజా జ్యోతి)** సముద్రుడు సాహితీ గురజ్ఞాన పీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సినారే వర్ధంతి గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలు వేసి నీవలర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. సాహితి సముద్రుడు మేరు నగ ధీరుడు తెలుగు వెలుగును, తెలుగు కవితను, తెలుగు భాష ఔన్నత్యాన్ని, కడలి దాటించిన తొలి తెలంగాణ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సినారె, అంటూ ఘన నివాళి సమర్పించారు. గులేబకావళి కథలో గుబాలింపజేసే సాహిత్యాన్ని విరచించి, సినీ ప్రపంచాన్ని ప్రభావితం చేసిన ప్రతిభాశాలి సినారే అని అన్నారు. సి నారాయణ రెడ్డి ప్రముఖ కవిగా గాయకుడిగా బోధకుడిగా గురువుగా మరి సాహిత్యంలో ఎనలేని సేవ చేసినటువంటి ప్రముఖ కవిగా సినిమాకు రంగంలో పాత్రకు తగ్గట్టుగా పాటలు రాసి మన్నన పొందినాడు. మన తెలంగాణకే ఒక మనీ మకుటమై నిలిచినారని అన్నారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ అమరేశం, ప్రభాకర్ రావు, అధ్యాపకులు చంద్రకాంత్, రాణి, అరుణ్ కుమార్, సిద్దు రాజు, గంగారెడ్డి, కృష్ణ ప్రసాద్,గోదావరి పాల్గొన్నారు.




## విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

**నాగిరెడ్డిపేట్,జూన్12(ప్రజాజ్యోతి):** విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు విద్యుత్ సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు డీఈ పార్థసారథి తెలిపారు. ఈ సందర్బంగా 3వ తేదీన వెంకంపల్లి గ్రామంలో ట్రాన్స్ఫరమ్ మరమ్మత్తులకు వెళ్లిన క్యాజువల్ లేబర్ యాదగిరి విద్యుత్ షాక్ గురై ఈ ప్రమాదకానికి కారణమైన లైన్ మెన్ మన్సూర్, ఆపరేటర్ రవి నిర్లక్ష్యం కారణంగా శాఖ పరమైన చర్యలో భాగంగా విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు వారు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వారిపై శాఖ పరమైన విచారణ కొనసాగుతుందని విచారణ తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విధుల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని,నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిబ్బందికి సూచించారు.



## రైతు సంక్షేమానికి, దేశభద్రతకే తొలి ప్రాధాన్యం

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 12** భారతీయ జనతా పార్టీ పెద్ద కొడప్గల్ మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకొని 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం బిసంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వికాసిత్ భారత యొక్క అమృత కాలం సేవ. సుపరిపాలన. పేదల సంక్షేమానికి. రైతు సంక్షేమానికి, దేశ భద్రతకే తొలి ప్రాధాన్యత ప్రపంచ హార్దిక శక్తి మౌలిక సదుపాయాలు సులభతరమైన వ్యాపారం మధ్యతరగతి జీవన సులభతరం అందరికీ అందుబాటులో ఆరోగ్యం భారత అమృత తరం సాధికారిక నారీ శక్తికి కొత్త ఉత్తేజం వాటి 4గురించి వివరించారు. చెట్లు నాటడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నీలం చినరాజులు,జిల్లా ప్రధాన కార్యదర్శి కాలకుంట్ల రాము, జిల్లా కౌన్సిల్ మెంబర్ కృష్ణ పంతులు,పెద్ద కొడప్గల్ బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్లయల సుభాష్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు జనరల్ సెక్రటరీలు మండల కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## పాఠశాలను తనిఖీ చేసిన ఇన్చార్జి ఎంపీడీఓ

మండలంలోని మీసన్ పల్లి మండల పరిషత్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం ఇంచార్జి ఎంపీడీఓ ప్రకాష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆఫీస్ రికార్డులను తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో విద్య బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎల్లారెడ్డి జూన్- 12(ప్రజా జ్యోతి)



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

ఎల్లారెడ్డి జూన్- 12(ప్రజా జ్యోతి) ప్రభుత్వం నిర్దేశించిన ఇళ్ల నమూనా మేరకు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని ఎల్లారెడ్డి ఇంచార్జి ఎంపీడివో ప్రకాష్ లబ్ధిదారులకు సూచించారు. మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం మండలంలోని మీసన్ పల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాల ని సూచించారు. గృహ నిర్మాణ తాపీ మేస్త్రీలు, కార్మికులు సకాలంలో ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకోవడానికి సహక రించాలని పేర్కొన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.



## ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న జవాన్‌కు ఘన సన్మానం

**నాగిరెడ్డిపేట్,జూన్12(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలం కన్నారెడ్డి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మర్కంటి ప్రశాంత్ ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని యుద్ధం ముగిసిన అనంతరం సెలవుపై సొంత గ్రామానికి వచ్చిన ప్రశాంత్ ను ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఆపరేషన్? సిందూర్?లో పాల్గొని ఆయన చూపిన ధైర్యసాహసాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,పార్టీ సీనియర్ నాయకులు మురళి,మంగలి యాదగిరి,వంశీగౌడ్,సంతోష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,కాంతం,ఫరీద్,బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల యాజమాన్యాలు

# వాహనాలపై శ్రద్ధ వహించాలి

**ప్రైవేట్ యాజమాన్యాలతో సదస్సు**

**ప్రతి పాఠశాల బస్సు ఫిట్నెస్ కలిగి ఉండాలి**

**ప్రభుత్వ నిబంధనకు లోబడి నడపాలి**

**సుమారు ఆర్టిఏ 35 రకాల సూచనలు ఇచ్చింది**

**ఉల్లంఘన అతిక్రమిస్తే బస్సులను సీజ్ చేస్తాం..?**

**బస్సులను అధిక వేగంగా నడపరాదు!**

**నైపుణ్యంగాల డ్రైవర్లు, అటెండర్లను నియమించాలి.**

**డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి**




**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి జూన్ 12** కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ జాతీయ భద్రత పై అవగాహన సదస్సును విద్యా సంస్థల యాజమాన్యాలతో నిర్వహించారు.

**విద్యా సంస్థ వాహనం పై అవగాహన ఉందా..?**

మన రాష్ట్రంలో మోటారు వాహనాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో అందరు రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరం. ప్రత్యేకించి వాహనాలను కలిగియున్న విద్యా సంస్థల యాజమాన్యాలు, తమ వాహనాల భద్రతపై అవగాహన కలిగి యుండటం ఎంతైనా అవసరం..!

**"నేటి పిల్లలే రేపటి పౌరులు"..!**

**మన రాష్ట్ర భవిష్యత్తు రేపటి పౌరులు కానున్న నేటి విద్యార్థుల చేతిలో ఉందనడం అతిశయోక్తి కాదు. అట్టి దేశ భవిష్యతైన విద్యార్థులను ఇంటి నుండి విద్యా సంస్థకు మరియు విద్యా సంస్థ నుండి ఇంటికి, సురక్షితంగా చేర్చడం ప్రతి యొక్క విద్యా సంస్థ విధి.విద్యా సంస్థల వాహనాలపై ప్రతి ఒక్క విద్యా సంస్థ తగు జాగ్రత్తలు తీసుకోవడానికై రవాణాశాఖ. తెలంగాణ ప్రభుత్వం వారు తెలంగాణ మోటారు వాహనాల నియమాలు 1980, నియమం 186 ను సవరించి అదనపు నిబంధనలు చేర్చి జి.ఓ. ఎం. ఎస్. సం.35, తేది: 16-03-2011న వెలువరించారు. ఈ ప్రభుత్వ ఉత్తర్వులోని ప్రతి ఒక్క నియమాన్ని తూ.చ. తప్పకుండా పాటించి విద్యార్థుల బంగారు భవిష్యతుకై ప్రతి ఒక్క విద్యా సంస్థ కృషి చేయాలి. మే 15వ తేది నాటికి ప్రతి విద్యా సంస్థ వాహనం యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్ వ్యాలిడిటి అయిపోతుంది. కాబట్టి విద్యా సంస్థలు తమ వాహనాలకు ప్రభుత్వ ఉత్తర్వు 35, తేది: 16-03-2011నకు అనుగుణంగా మరమ్మతులు చేయించుకొని తక్షణం ఫిటెనెస్ సర్టిఫికెట్ పొందాలి.**

**ఫిట్నెస్ లేని వాహనాలు నడపరాదు...!**

ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందకుండా వాహనాలను నడుపుతున్న విద్యా సంస్థల గుర్తింపు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రద్దు చేయబడుతుంది.

విద్యా సంస్థల బస్సులకై (పాఠశాలలు మరియు కళాశాలలు రెండింటి విషయంలోను) అదనపు నిబంధనలు సదరు పాఠశాల, కళాశాల పేరు, టెలిఫోన్ నెంబర్ మరియు మొబైల్ నెంబర్తో సహా పూర్తి చిరునాను బస్సు ఎడమ వైపున మరియు వెనుక భాగంలో స్పష్టంగా కనిపించేలా వ్రాయించాలి.

విద్యా సంస్థ బస్సు డ్రైవర్ నియమించబడే వ్యక్తి వయస్సు 60 సంవత్సరాలకు మించి ఉండరాదు.పాఠశాల,కళాశాల యాజమాన్యం, తను ప్రతి బస్సు డ్రైవర్ యొక్క ఆరోగ్య పట్టిక (హెల్త్కేర్డ్)నునిర్వహించాలి, రక్తపోటు (బి.పి.), షుగర్, కంటిచూపు వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, ప్రతి మూడు నెలల కొకసారి తమ స్వంత ఖర్చుపై పాఠశాల/కళాశాల యాజమాన్యమే చేయించాలి. నదరు కార్డులను జాగ్రత్త పరచవలసి ఉంటుంది.

బస్సు డ్రైవరు నియమించేముందు విద్యాసంస్థ యాజమాన్యం వదరు డ్రైవర్ కలిగి వున్న లైసెన్స్ మొదలైన పేపర్లలో నిజా%ఎ%నిజాలను తెలుసుకొనేందుకు సంబంధిత ఆర్.టి.ఎ. ఆఫీసును సంప్రదించాలి.

అదే తరహా వాహనాన్ని (బస్సును) కనీసం 5 సంవత్సరాలు నడిపిన అనుభవం గల డ్రైవర్లను మాత్రమే విద్యాసంస్థ యాజమాన్యం నియమించాలి.సదరు (డ్రైవరు నియామకం గురించి పేరెంట్స్ కమిటీకి తెలుపవలసి ఉంటుంది.

బస్సుకు సంబందించిన బాహ్య పరికరాలు, విండ్ స్క్రీన్ డ్రైవర్, లైటింగ్స్, మొ వాటి మెకానికల్ కండిషన్ మరియు పని తీరును తెలుసుకొనేందుకు నెలకొకసారి ప్రిన్సిపాల్ మరియు పేరెంట్స్ కమిటీ బస్సును తనిఖీ చేయాలి. లభించిన సమాచారమును అందు నిమిత్తమే నిర్వహింపబడే ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలి.క్రమసంఖ్య గల కంప్లయింట్ బుకు ప్రతి వాహనంలోను అందుబాటులో ఉండాలి. ప్రతి నెల అందులో నమోదు చేయబడిన కంప్లైట్సు విద్యా సంస్థ ప్రిన్సిపాల్ తనిఖీ చేసి అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.

ప్రతివాహనం (బస్సు)లో ఒక అత్యవసర ద్వారము కల్పించాలి. దానిపై స్పష్టంగా కనిపించేలా "అత్యవసర ద్వారము" అని వ్రాయించాలి. నియమము 185 బ్లాజ్ (బి) లోని లిస్ట్ (ఎ) మరియు (డి) లో తెలుపబడిన విధంగా ప్రతి వాహనంలోను అవసరమైన మందులు మరియు పరికరాలతో కూడిన ప్రథమ చికిత్స పెట్టెను అందుబాటులో ఉంచాలి. వారాని కొకసారి ప్రిన్సిపాల్ లేదా సంబంధిత అధికారి, ఈ ఫస్ట్ ఎయిడ్ బాక్సు తనిఖీ చేయాలి. నెలకొకసారి పేరెంట్స్ కమిటీ ఈ ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తనిఖీ చేయాలి. అందు నిమిత్తమే ఒక ప్రత్యేక రిజిస్టర్ను నిర్వహించాలి.

**యాజమాన్యం బస్సుల పార్కింగ్...!**

కొరకు పాఠశాల/కళాశాల ఆవరణలోనే స్థలమును కేటాయించవలసి ఉంటుంది.విద్యార్థుల సురక్ష నిమిత్తం వారు పాఠశాల/కళాశాల ఆవరణలోనే బస్సు నుండి దిగడం కాన్ని ఎక్కడం కాని చేయునట్లు వారిని ప్రేరేపించాలి.ప్రతి విద్యాసంస్థ బస్సుకనీసం ఒక అటెండెంట్ను కలిగి ఉండాలి. అయితే ఎట్టి పరిస్థితుల్లోను బస్సు అటెండెంట్ ను వాహనం నడపడానికిమతించకూడదు.

**తెలంగాణ (ట్రాన్స్ పోర్ట్ కమీషనర్..!**

పేర్కొన్న విధంగా విద్యాసంస్థ ఆ డ్రైవర్ మరియు అటెండెంట్ వారికివ్వబడిన



యూనిఫామ్ను విరిగా ధరించాలి.వదరు బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల విస్ట్ అస్సులో తప్పకుండా వుండాలి. విద్యార్థుల పేర్లు తరగతులు, ఇళ్ళ చిరునామాలు మరియు వారు దిగవలసిన స్థలం యొక్క వివరాలు లిస్టులో ఉండాలి. విద్యార్థి పేరుకు ఎదురుగా అతను/ఆమె దిగవలసిన/ఎక్కవలసిన హైం పేరు సూచించాలి. బస్సు బయలుదేరు స్థలం మద్యలో ఆగే స్థలాలు, బస్సు రూటీ ను తెలియజేస్తు ప్రిన్సిపాల్చే ధృవీకరించబడిన రూట్ ప్లాన్ కూడా సదరు బిస్ట జతపరచబడి ఉండాలి.

160 విద్యాసంస్థ బస్సు డ్రైవర్, బస్సులో విద్యార్థులు ఎక్కడం, దిగడం స్పష్టంగా గమనించేందుకు కుంభాకార అద్దాలు అమర్చబడాలి. బస్సులో ఒక పెద్ద పారదర్శక కుంభాకార అర్ధం (మిర్రర్) కూడా అమర్చాలి. తద్వారా వాహనం నడిపే డ్రైవరుకు బస్సు లోపలి భాగం స్పష్టంగా కనబడేలా ఉంటుంది.

**విద్యా సంస్థ బస్సుకు జారీచేసిన పర్మిట్..!**

ట్రాన్స్పోర్ట్ కమీషనర్ తెలంగాణ నిర్దేశించిన బస్సు జీవిత కాలము (వయస్సు) ముగిసిన రోజునే రద్దు అయినట్లు బావించవలసి ఉంటుంది.

ప్రతి విద్యాసంస్థ డ్రైవర్ సంవత్సరానికి ఒకసారి ఏప్రిల్ మే నెలలో జెటిసి,డిటిసి అర్గ ద్వారా నిర్వహించబడే ఒక్కరోజు రెప్రేషన్ ట్రైనింగ్ కోర్సులో పాల్గొనాల్సి ఉంటుంది.



**ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి..!**

**ఐస్సు ఇంజన్ కంపార్ట్మెంట్లో ఒక అగ్నిమాపక యంత్రం (ఫైర్ ఎక్సిటింగ్విషర్) పొడి అందుబాటులో ఉంచాలి. బస్సులో సీట్లకింద బ్యాగులు ఉంచుకొనేందుకు అరల ఏర్పాటు ఉండాలి. బస్సులో తగు దూరంలో అక్కడక్కడ నిలపు స్తంభాలు, బస్సు పై కప్పును మరియు బస్సు నేలభాగాన్ని కలుపుతూ ఏర్పాటు చేయాలి. స్థంబాలు కాని, బస్సు నేలభాగం కాని జారకుండా వుండే మెటీరియల్ (లోహం) లో చేయబడి ఉండాలి.వాహనానికి నాలుగు వైపుల పైభాగం మూలల్లో (రూఫ్ పై కాదు) బయటివైపు' అంబర్ (గాఢ పసుపు పచ్చని) రంగుగల ఫ్లాషింగ్ లైట్లు అమర్చాలి. బస్సులో నుండి విద్యార్థులు దిగేటప్పుదు, ఎక్కేటప్పుడు ఈ లైట్లను వెలిగించాల్సి ఉంటుంది. సదురు బసు, పాఠశాల కళాశాల నిమిత్తం ఉపయోగించబడుతోందని తెలియజేయడానికి వీలుగా వాహనం ముందు మరియు వెనుక భాగంలో పైన సుమారు 400 ఎమ్ ఎమ్,400 ఎం ఎం, సైజు లోడ్డు, సరిగ్గా అమర్చాలి. ఆబోర్డ్ మీద 250 ఎం ఎం లకు తగ్గని ఎత్తులో ఇద్దరు పాఠశాల విద్యార్థులు (ఒక అమ్మాయి ఒక అబ్బాయి) వల్లరంగుల్లో చిత్రించబడి ఉండాలి. ఆ చిత్రం కింద "స్కూల్ బస్" లేదా "కళాశాల బస్సు" అని నల్లరంగులో కనీసం 100 ఎం ఎం ల సైజు అక్షరాలలో వ్రాయబడాలి. అక్షరాల గాఢత సైజు కనీసం 11 ఎం ఎం 6000 ఉండాలి.**




సదరు తేదీన సంబందిత అధికారులచే డ్రైవర్కు జారీ చేయబడిన సర్టిఫికేట్ ఒక సంవత్సరం వరకు చెల్లుబాటులో ఉంటుంది.

240 విద్యాసంస్థ బస్సు తలుపులు సురక్షిత రాకింగ్ సిస్టమ్లో అమర్చబడి వుండాలి. స్టైర్ విండోలకు మధ్యలో 3' కుమించని దూరంలో అర్ధంగా మూడు (3) లోహపు కడ్డీలు అమర్చబడి ఉండాలి.

20 ఏ విద్యాసంస్థ బస్సు కూడా పరిమిత సీటింగ్ కెపాసిటీ (సామర్థ్యం) కన్నా ఎక్కువ మంది విద్యార్థులను తీసుకొని వెళ్ళరాదు.ప్రతి విద్యాసంస్థ తాను కలిగివున్న ప్రతి 10 బస్సులకు అదనంగా (స్పేర్) కనీసం ఒక బస్సును కలిగి వుండాలి.

ప్రతి విద్యాసంస్థ యాజమాన్యం రవాణా శాఖ, పోలీస్ శాఖ మరియు విద్యాశాఖ సౌజన్యంతో విద్యార్థులకు సంవత్సరానికి ఒకరోజు రహదారి భద్రతపై తరగతులు నిర్వహించాలి.

## కనీస నియమనిబంధనలు కలిగి ఉండాలి..!

**బస్సు పూటోర్డుపై మొదటి మెట్టు భూమి నుండి 325 ఎం ఎం ఎత్తును మించరాదు. అన్ని మెట్లు జారకుండా వుండే లోహంతో అమర్చబడి ఉండాలి.300 బస్సులో ఎక్కేటప్పుడు దిగేటప్పుడు పట్టుకునేందుకు వీలుగా బస్సు ముందరి మెట్లకు సమాంతరంగా రైలింగ్ ఏర్పాటు చేయాలి. యాజమాన్యం మరియు పేరెంట్స్ కమిటీ సమన్వయంతో బస్సు బయలాడేడు స్థలం నుండి గమ్యస్థానం వరకు ప్రతిరోజు వంతువారిగా ఒక టీచర్, ఒక పేరెంట్ బస్సులో ప్రయాణించేలా చూడాలి. వారు బస్సు వెనుక భాగంలో కూర్చుని విద్యార్థుల సంరక్షణను చూడాల్సి ఉంటుంది. 30 విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు బస్సు అటెండర్ బస్సు బయట దగ్గరగా నిలబడి, విద్యార్థులు బస్సు నుండి సురక్షితంగా దిగేలా, ఎక్కేలా చూడాలి.**

**భద్రతా నియమాలు జారీ చేయబడిని..!**

నిబంధనలలో నుండి నం. (6), (7), (14), (24), (28), (29), (30) మరియు (31)లు, ప్రత్యేకించి 10వ తరగతి కన్నా పై తరగతులలో చదివే విద్యార్థుల ప్రయాణ నిమిత్తం ఉపయోగించే విద్యాసంస్థల బస్సుల విషయంలో వర్తించవు.

మంచి నైపుణ్యం గల డ్రైవర్లను మాత్రమే బస్సు నడపడానికి నియమించుకోవాలని అదేవిధంగా ప్రభుత్వా నిబంధనల ప్రకారం రోడ్డు రవాణా శాఖ నిర్దేశానుసారం అన్ని రకాల ఫిట్నెస్ సర్టిఫికెట్లతో పాఠశాల యాజమాన్యాలు శ్రద్ధతో భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందుచూపుతో పాఠశాలలు ప్రారంభం కాకముందే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కామారెడ్డి జిల్లా స్థానిక డి టి ఓ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.